بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుత్బా జుమా సారాంశము – మస్జిద్ బైతుల్ ఫుతూహ్ – లండన్**

దిః 11.07.2014 నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తి పఠించి అనువాదము చదివిరి.

شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ۭ وَمَنْ كَانَ مَرِيْضًا اَوْ عَلٰي سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ۭ يُرِيْدُ اللّٰهُ بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيْدُ بِكُمُ الْعُسْرَ ۡ وَلِتُكْمِلُوا الْعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ عَلٰي مَا ھَدٰىكُمْ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ

(అల్ బఖరహ్: 186) అనువాదము: మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణలతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశములతో. ఖురాన్ రమజాన్ మాసములో అవతరించబడెను. కనుక మీలో ఎవ్వడైనను ఈ మాసము పొందినచో ఉపవాస నియమమును పాటించవలయును. అనారోగ్యముగా నున్నవారు, ప్రయాణములో నున్నవారు తరువాతి దినములలో ఉపవాస నియమము పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలయును. మీకు సౌకర్యము కలిగించుట అల్లాహ్ ఉద్దేశము. మీకు కష్టము కలిగించుట కాదు. కనుక (సౌకర్యముతో) సంఖ్యను పూర్తి చేయుము. మీరు కృతజ్ఞులగుటకు అతడు ప్రసాదించిన హితోపదేశముతో అల్లాహ్ మహిమను కొనియాడుము.

పవిత్ర ఖురాన్ ప్రాధాన్యత, దాని స్థాయి, దానిని ఆచరించుట (ఎట్లు ఆచరించవలెను) అది ఎవరి పట్ల జీవితము ప్రసాదించుటకు కారణమగును. (మానవుని జీవితముపై దీని ప్రభావములు ఏమేమి యుండును) అనగా అనేక విషయములను సవివరముగా అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో మనకు తెలిపెను. కనుక ఈ అద్భుత గ్రంథమును ఆచరించి మన ఆధ్యాత్మిక, ధార్మిక ప్రగతి పొందుటయే కాక ప్రాపంచిక ప్రగతి కూడ పొందుటకు తగు విధానము ఏర్పాటు చేసుకోవలెను. నేను పఠించిన ఈ సూక్తిలో రమజాన్ మాసముతో పవిత్ర ఖురాన్‌ను కలిపి పవిత్ర ఖురాన్ శుభములను రమజాన్‌తో జోడించెను. అటులనే పవిత్ర ఖురాన్‌తో రమజాన్ మాసమును జోడించి రమజాన్ ప్రాముఖ్యతను మరింత స్పష్టము చేయనైనది.

شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ ను తెలిపి ఈ అంతిమ శాసనము, సంపూర్ణ గ్రంథమునకు రమజాన్‌తో సంబంధము గలదని సూచించెను. తన విశ్వాసములో అభివృద్ధి చెందదలచిన వాడు, ఈ అంతిమ, సంపూర్ణ గ్రంథమును ప్రపంచము తెలుసుకొనుటకు నలుమూలల వ్యాపింపజేయాలని కోరువాడు, తాను ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో విహరించాలని ఆశించువాడు, అల్లాహ్ సన్నిహితమును పొందాలని ఆశించువాడు, సమీసములోనే సంభవించు వినాశమును వినదలచిన వాడు రమజాన్, పవిత్ర ఖురాన్

హక్కును చెల్లించవలెను. వాటి మధ్య బంధమును తెలుసుకొనవలెను. సాధారణ రోజులలో చాలా దూరముగా నున్నట్లు కనిపించు దూరములు దగ్గరికి చేయబడినవి. సాధ్యమైనంత వరకు ఒక విశ్వాసి ఈ మాసమును సద్వినియోగము చేసుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ ఇదొక్క వాక్యముతోనే రమజాన్ ప్రాముఖ్యత తెలియును. ఈ వైభవము వలన ఉపవాస ఫలితము కూడ చాలా గొప్పదని కూడ తెలిపిరి. కాని ఇది ఉపవాసము పవిత్ర ఖురాన్ మధ్య సంబంధపు హక్కును చెల్లించి ఉపవాసములలో పవిత్ర ఖురాన్‌ను పఠించిన వానికి లభించును. దీనిని గ్రహించి, వివరణములను విని లేదా చదవవలెను. నాకు తెలిసినంత వరకు లేదా నేను పరిశీలించినంత వరకు రమజాన్‌లో పవిత్ర ఖురాన్ హక్కు చెల్లించిన లేదా పూర్తిగా ఒక సారి చదవని వారి ఒక పెద్ద సంఖ్య మనలో గలదు. భావమేమనగా ఎంత శ్రద్ధతో చదవవలెనో అంత శ్రద్ధతో చదవరు. చదివినా అనాసక్తితో కొంచెం చదివెదరు. ఏది ఏమైనా ఇటు వైపు శ్రద్ధ వహించవలసిన అవసరము గలదు.

ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరణ ప్రారంభమైనదను అర్థము కూడ شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ లో గలదు. హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్‌హా ద్వారా కూడ ఇదే విషయము తెలుపబడెను. జిబ్రీల్ ప్రతి సంవత్సరము అప్పటి వరకు అవతరించిన పవిత్ర ఖురాన్‌ను రమజాన్‌లో చదివేవారు. వారు పరమపదించిన సంవత్సరము రెండు పర్యాయములు చదివిరి. పవిత్ర ఖురాన్ రెండు సార్లు చదవబడెను.

కనుక రమజాన్‌లో కనీసం ఒక్క సారైనా పవిత్ర ఖురాన్‌ను పూర్తిగా పఠించాలని ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నడవడి, అల్లాహ్ ప్రత్యేక ఇష్టముతో వారి ఈ పద్ధతి మనకు సూచించును. దీనిపై ప్రత్యేక దృష్టి సారించినప్పుడే మనము هُدًى لِّلنَّاسِ అను అల్లాహ్ ఆదేశమును పాటించినవారమగుదుము. గమనించుచు పఠించి, అర్థము చేసుకొని మార్గదర్శనము పొందాలని కోరు మానవుల కొరకు మార్గదర్శనము గలదు. చదవనిదే, గ్రహించనిదే మార్గదర్శనము లభించదు.

ఇది సంక్షిప్త కాని సాటిలేని సంపూర్ణ గ్రంథము. ఇందులో ప్రతిది పూర్తిగా ప్రస్తావించబడినది. గత మతముల తప్పులను తీసివేసెను. గత గ్రంథముల లోపములన్నిటిని తొలగించెను. ఈ కాలములో మనల్ని పుట్టించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు అనుగ్రహము కలిగించుట కూడ అల్లాహ్ ఉపకారమే. అనంతరం పవిత్ర ఖురాన్ ప్రాముఖ్యత, జ్ఞానమును తెలుసుకొను భాగ్యము కూడ ప్రసాదించెను. వారు పవిత్ర ఖురాన్ విద్యా, జ్ఞానపు నిధులు మన ముందు ప్రవేశ పెట్టిరి. వారి పుస్తకములను చదవడంతోనే దీని సరైన భావము తెలియును, తెలియవచ్చును. పవిత్ర ఖురాన్ స్థాయి, ప్రాముఖ్యత తెలుపు వారి పలు వచనములను నేనిప్పుడు ప్రవేశపెట్టెదను.

వారిట్లనిరి. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించిన పవిత్ర ఖురాన్ కూడ అంతిమ గ్రంథము కావలెనని ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు వచ్చిన ఖాతమున్నబియ్యీన్ అను పదము స్వయముగా, సహజముగా సూచించును. విశిష్టతలన్ని అందులో వుండవలెను, వున్నాయి కూడ. దైవవాణి అవతరించు సాధారణ సూత్రమేమనగా అది ఎవరిపైన అవతరించినదో ఆ వ్యక్తిలో కూడ ఆ దైవవాణిలో గల పవిత్ర శక్తి వుండును. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, అంతర్గత పరిపూర్ణత గొప్పగా వుండెను. వారిని మించి మరో మానవునికి లేకుండెను, వుండదు కూడ. కావున గత గ్రంథములలో, పుస్తకములలో మరో గ్రంథము చేర లేని ఉత్తమ, ఉన్నత స్థాయికి పవిత్ర ఖురాన్ కూడ చేరి

యున్నది. ఎందుకనగా ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సామర్థ్యము, పవిత్ర శక్తి అందరి కంటే మించి యుండెను. సర్వ ఉత్తమ స్థానములు వారిపై అంతమైనవి. వారు సర్వోన్నత స్థాయికి చేరుకొని యుండిరి. ఆ స్థానమున సంపూర్ణమైన పవిత్ర ఖురాన్ వారిపై అవతరించెను. ప్రవక్తృత్వ ఉత్తమములు వారిపై అంతమైనట్లే దైవవాణి ఉత్తమములన్నియు పవిత్ర ఖురాన్‌పై అంతమైనవి. వారు ఖాతమున్నబియ్యీన్‌గా నిలవగా వారి గ్రంధము ఖాతముల్ కుతుబ్‌గా నిలిచినది. వాక్యపు ఎన్ని విశిష్టతలు వుండగలవో అన్ని విశిష్టతల రూపములో వారి గ్రంధము పాండిత్యము, అంశముల క్రమము, విద్య, విద్యా ఫలితముల ఆధారముగా అత్యున్నత స్థాయికి చేరియున్నది. ఏ విధముగా చూసినను పవిత్ర ఖురాన్ మహిమ కనిపించును, దీని ఘనత ఋజువగును. అందుకే పవిత్ర ఖురాన్ ఏదో ఒక్క ప్రత్యేక అంశమును సవాలుగా విసరలేదు. సాధారణ సవాలు విసిరెను. అనగా ఏ అంశములోనైనా పోటీకి రమ్ము. పాండిత్యము, భావములు, ఉద్దేశములు, విద్యా, పవిత్ర ఖురాన్‌లో గల పరోక్ష విషయములైన భవిష్యవాణీల పరంగా ఏ విధంగాను పోటీకి రావచ్చును.

పవిత్ర ఖురాన్ ప్రాముఖ్యతను వివరించుచు మరల వారిట్లనిరి.

మన వద్ద పవిత్ర ఖురాన్ లేకున్నచో హదీసుల ఈ క్రోడీకరణలే విశ్వాసమునకు మూలమై వున్నచో మనము ఇతర జాతులకు లజ్జ వలన ముఖము చూపలేక పోయేవారము. నేను ఖురాన్ పదముపై గ్రహించితిని. ఈ శుభకర పదములో ఒక గొప్ప భవిష్యవాణి గలదని అప్పుడు నాకు తెలిసెను. అదేమనగా పఠించదగిన గ్రంధము ఈ ఖురానే. మున్ముందు ఇతర పుస్తకములు దీనితో కలిసినప్పుడు ఇది ఇంకా ఎక్కువ పఠించదగిన పుస్తకమగును. అప్పుడు ఇస్లాం గౌరవమును రక్షించుటకు, అసత్యమును ఓడించుటకు ఈ గ్రంధమే చదవదగినదై వుండును. ఇతర పుస్తకములు వీడబడును. ఫుర్ఖాన్ అర్థము కూడ ఇదే. అనగా సత్యము అసత్యమును నిర్ణయించేది ఈ గ్రంధమొక్కటే అగును. ఏ హదీసు లేదా మరో గ్రంధము ఇంతటి స్థాయి లేదా ఇంతటి ప్రతిభ గలదై వుండదు. కావున ఇప్పుడు అన్ని పుస్తకములను వదులుము. రాత్రింబవళ్ళు అల్లాహ్ గ్రంధమునే పఠించుము. ఇతర పుస్తకములలోనే రాత్రింబవళ్ళు లీనమై ఖురాన్ వైపు దృష్టి సారించని వ్యక్తి ఎంతో అవిశ్వాసుడు. హదీసులలో లీనమయ్యే బదులు పవిత్ర ఖురాన్ పఠనము, గ్రహించుటలో మనసూఫర్తిగా మన సంస్థ నిమగ్నము కావలెను. హదీస్‌నకు సమానముగా పవిత్ర ఖురాన్ పట్ల దృష్టి సారించక పోవడం లేదా చదవకపోవడం విచారకర సందర్భము. ఇప్పుడు పవిత్ర ఖురాన్‌ను ఆయుధముగా చేసుకొనినచో మీకు విజయము లభించును. ఈ జ్యోతికెదురుగా ఏ అంధకారము నిలువలేదు.

తమ సంస్థను ఉపదేశించుచు మరల వారిట్లనిరి. కావున మీరు జాగ్రత్తగా వుండుము. అల్లాహ్ బోధన, పవిత్ర ఖురాన్ విద్యకు విరుద్ధముగా ఒక అడుగు వేయకుము. పవిత్ర ఖురాన్ ఏడు వందల ఆజ్ఞలలోని ఏ ఒక్క ఆజ్ఞను పాటించని వ్యక్తి మోక్షపు ద్వారమును తన హస్తముతో మూసి వేసుకొనును. వాస్తవమైన, సంపూర్ణమైన మోక్షపు ద్వారములను పవిత్ర ఖురాన్ తెరిచెను. మిగతావన్ని దాని రూపములే. కావున మీరు ఖురాన్‌ను శ్రద్ధతో చుదువుము. ఇంతకు ముందు మీరెవరిని ప్రేమించనంతగా దానిని అమితముగా ప్రేమించుము. సర్వ శుభములు పవిత్ర ఖురాన్‌లో గలవని అల్లాహ్ నాకు తెలిపెను. ఇదే నిజము. మరో దానికి దీనిపై ప్రాధాన్యతనిచ్చేవారిపై విచారము. మీ విజయము, మోక్షములన్నిటికి పవిత్ర ఖురాన్ మూలము. పవిత్ర ఖురాన్‌లో లేని మీ ఏ ధార్మిక అవసరము లేదు. ప్రళయ దినమున మీ విశ్వాసమును బలపరిచే లేదా

తిరస్కరించేది ఖురానే. మీలో విశ్వాసము ఎట్లుండెనని ఇదే తెలుపును. బలపరచును లేదా తిరస్కరించును.

ఇట్లనిరి. ప్రత్యక్షముగా మీకు మార్గదర్శనము చేయగల గ్రంధము పవిత్ర ఖురాన్ తప్ప మరొకటి లేదు. ఖురాన్‌ను పాటించనిదే, పవిత్ర ఖురాన్ బోధనలు లేని ఏ గ్రంధము మార్గదర్శనము చేయలేదు. ఖురాన్ లాంటి గ్రంధము మీకిచ్చి అల్లాహ్ మీపై ఎంతో ఉపకారము చేసెను. మీపై అవతరించిన గ్రంధము క్రైస్తవులపై అవతరించినచో వారు నాశనమయ్యే వారు కాదు. తౌరాత్ బదులు ఈ శుభము, మార్గదర్శనము యూదులకు లభించినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయ దినమును నిరాకరించకపోవును. కనుక మీకందించబడిన ఈ శుభమును గౌరవించుము. ఇది ఎంతో ప్రియమైన శుభము. ఇది గొప్ప ధనము. ఖురాన్ అవతరించనిచో ప్రపంచమంతా ఒక మలిన పేర్కొనిన రక్తముగా యుండెడిది. ఖురాన్ గ్రంధము ముందు ఇతర  మార్గదర్శనములన్నియు విలువ లేనివే.

మరల వారిట్లనిరి. అధిక ముస్లిములు పవిత్ర ఖురాన్‌ను వీడినది నిజమే. అయినను పవిత్ర ఖురాన్ కాంతులు, శుభములు, ప్రభావములు సదా తాజాగా నున్నవి. నేనిప్పుడు ఇందుకు నిదర్శనముగా పంపబడినాను. ఎల్లప్పుడు అల్లాహ్ తమ తమ కాలములో దీని సహాయము కొరకు తన దాసులను పంపినాడు. ఎందుకనగా అతడిట్లు వాగ్దానము చేసెను. انا نحن نزلنا الذکر وانا لہ لحافظون (అల్‌హిజర్:10) అనగా నిశ్చయముగా మేమే ఈ స్తోత్రము (ఖురాన్) ను దింపితిమి. నిశ్చయముగా మేమే దీనిని సంరక్షింతుము.

పవిత్ర ఖురాన్ సంరక్షణ వాగ్దానము అల్లాహ్ చేసెను. ఇది తౌరాత్ లేదా ఇతర గ్రంధమునకు లభించలేదు. అందుకే ఈ పుస్తకములలో మానవుల తెలివి తేటలు పని చేసినవి. పవిత్ర ఖురాన్ వాగ్దానపు ఒక అద్భుత నిదర్శనమేమనగా దాని ప్రభావిత సాక్ష్యములు సదా తాజాగా అభించును. యూదులు తౌరాత్‌ను వదిలి నందున వారిలో ఎటువంటి ప్రభావిత శక్తి లేదు. ఇది వారి మరణమునకు ప్రతిరూపము.

మరల వారు ఎంతో బాధతో ఇట్లు ఉపదేశించిరి. మీరు పవిత్ర ఖురాన్‌ను వదిలినదానిగా చేయకుము. ఇందులోనే మీ జీవితము గలదు. ఖురాన్‌ను గౌరవించినవారు ఆకాశమున గౌరవము పొందుతురు. ప్రతి హదీస్, వాక్యముపై పవిత్ర ఖురాన్‌కు ప్రాధాన్యతనిచ్చేవారు ఆకాశమున ప్రాధాన్యతనివ్వబడుదురు. ఖురాన్ తప్ప మానవ జాతికి మరే గ్రంధము లేదు. మానవ జాతులందరికి ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వ సల్లం తప్ప మరో ప్రవక్త, సిఫారసు చేయువాడు లేదు.

ఎం.టి.ఏ ఉద్యోగి కలీమ్ అహ్మద్ వసీమ్ గారు 54 సంవత్సరముల వయసులో గుండె నొప్పి వలన 6 జూలైన మృతి చెందిరి. వారి అంత్యక్రియ ప్రార్థన నేను జుమా నమాజ్ తర్వాత చదివింతును. ఇటులనే గౌ॥ ఆసిమ్ జకీ బషీరుద్దీన్ ఆఫ్ అమెరికా గారు 22 జూన్‌న 85 సం॥ వయసులో మరణించిరి. వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన నేను జుమా నమాజ్ తర్వాత చదివింతును. انا للہ وانا الیہ راجعون۔

✡✡✡✡✡

*Summary by : Nazarat Nashr-o-Ishat Qadian,*

*Telugu Translation by : Hafiz Syed Rasool Niyaz,*

*Telugu Desk  Ahmadiyya Mohalla, P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143 516, Punjab*